


www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 2ND DECEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 242 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 2 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 201 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కళాశాల నుంచి విశ్వవిద్యాలయంగా

దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా అభివృద్ధి
చెందిన కొత్తగూడెం మైనింగ్ కాలేజీ
రూ.వెయ్యి కోట్లతో సదుపాయాలకు ప్రణాళికలు
నేడు రేవంత్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం





## పార్లమెంటులో నాటకాలొద్దు

- డ్రామాలకు బయట చాలా అవకాశాలున్నాయ్
- వాటికి పార్లమెంటును వేదిక చేసుకోవద్దు
- అభివృద్ధికి సహకరించండి.. బాధ్యతగా వ్యవహరించండి
- నినాదాలపై కాదు.. విధానాలపై దృష్టి పెట్టండి
- ప్రతిపక్షాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచన
- ఎస్ఐఆర్‌పై రగిలిన పార్లమెంట్.. నేటికి వాయిదా
- ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రధాని.. ఆయన ప్రసంగమే పెద్ద డ్రామా: కాంగ్రెస్

న్యూఢిల్లీ, డిసెంబరు 1

నాటకాలు వేయడానికి పార్లమెంటు వేదిక కాదని ప్రధాని మోదీ అన్నారు. పార్లమెంటు ఉన్నది ఫలవంతమైన చర్చలతో ప్రజలకు సేవలందించడానికని చెప్పారు. ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విపక్షాలు చట్టసభలను ఎన్నికలకు సన్నద్ధమయ్యే వేదికగా మార్చుకుంటున్నాయని, ఓటముల తర్వాత ఎదురయ్యే అసహనాన్ని తగ్గించుకునే సాధనంగా వాడుకుంటున్నాయని విమర్శించారు. శీతాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా సోమవారం ఆయన పార్లమెంటు

మిగతా 2లో

### మంత్రులతో పనులు చేయించుకునేటోళ్లను

# గెలిపించుకోండి!

**కాళ్లలో కట్టెలు పెట్టేటోళ్లను గెలిపిస్తే ఊరి అభివృద్ధి జరగదు**
**సర్పంచి ఎన్నికలపై రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి పిలుపు**
**మీ ఆశీర్వాదంతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాను**
**పిల్లలందరికీ నా మనుమడు తినే సన్నబియ్యమే ఇస్తున్నాం**
**కొడంగల్ ఎత్తిపోతలను కేసులేసి ఏడాదిన్నర ఆపారు**
**రూ.20 లక్షల పరిహారం ఇస్తే 96 మంది భూములిచ్చారు**
**దగ్గరుండి ప్రాజెక్టులను పూర్తి చేసుకునే బాధ్యత యువతదే**
**మక్తల్ ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్**

మహబూబ్‌నగర్ డిసెంబరు 1 :

రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న పనుల్లో కాళ్లలో కట్టెలు పెట్టేటోళ్లను గెలిపిస్తే ఊరిలో అభివృద్ధి జరగదని అన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులతో వెంటపడి పనులు చేయించుకునే వారినే గెలిపించుకోవాలని సూచించారు. వనపర్తి, నారాయణపేట జిల్లాల పరిధిలో ఉన్న మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు, మక్తల్‌లలో సోమవారం పర్యటించిన ముఖ్యమంత్రి మక్తల్– నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతలు సహా పలు అభివృద్ధి పథకాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవ సభలో సీఎం ప్రసంగించారు. చీకట్లో క్వార్టర్, ఆఫ్, ఫుల్ తీసుకొని ఓటేస్తే కుట్రలు చేసేవారు, తగవులు పెట్టే వాళ్లు వస్తారని హెచ్చరించారు. మంచోడు సర్పంచి అయితే ఊరు బాగుపడుతుందని, కాళ్లలో కట్టెలు పెట్టేటోడు అయితే ఉన్నది గుంజుకుపోతాడని అన్నారు. మంచోడు అనుకొని సద్ది కడితే బొర్రాయి దగ్గర కూర్చొని తిని, ఇంకేమైనా ఉన్నదా? అనే రకాలు ఉన్నారని, జాగ్రత్తగా ఆలోచించి ఓటేయాలని హెచ్చరించారు.

రెండేళ్ల క్రితం పాలమూరు పిలగాడినని, 12 మంది ఎమ్మెల్యేలను గెలిపించి ఆశీర్వదించారని, ఆ బలంతోనే సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని సరైన దిశలో పెట్టడానికి కృషి చేస్తున్నానని చెప్పారు. చిట్టెం నర్సిరెడ్డి ప్రారంభించిన నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకానికి 2014లో ఉమ్మడి రాష్ట్రంలో తాను జీఓ 69ను తెస్తే గత ప్రభుత్వం పదేళ్లు పాతాళంలో తొక్కిపెట్టిందన్నారు. 2009లో పాలమూరు ప్రజలు ఆశీర్వదిస్తే గెలిచిన కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత ప్రాజెక్టుల పేరుతో రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెట్టాడు గానీ, సంగంబండలో బండ పగులగొట్టడానికి రూ. 12 కోట్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాజెక్టులను పట్టించుకోలేదని,



## తిరుమల పరకామణి కేసు నేడు హైకోర్టుకు సిఐడి నివేదిక

వివరాలు 2 లో..



## పోర్టులపై జగన్ కీలక వ్యాఖ్యలు

తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదన్న జగన్
ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిదని వ్యాఖ్య
సాక్షిలో వచ్చిన డాక్యుమెంటరీని షేర్ చేసిన జగన్

ఏపీలో పోర్టుల అభివృద్ధిపై వైసీపీ అధినేత జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. “మన రాష్ట్రానికి ఉన్న పొడవైన తీరప్రాంతం కేవలం భౌగోళిక సరిహద్దు మాత్రమే కాదు. పోర్టుల ద్వారా జరిగే అభివృద్ధి, దాని ద్వారా జరిగే ఆర్థిక వృద్ధికి ఇంజిన్ లాంటిది” అని ఆయన ట్వీట్ చేశారు. సాక్షి టీవీలో వచ్చిన “పోర్టులతో ఏపీ గతిని... స్థితిని మార్చిన జగనన్న” అనే డాక్యుమెంటరీని షేర్ చేశారు.

## దేవ్‌జీని కోర్టులో ప్రవేశపెట్టేలా చూడండి..



- పవన్ కల్యాణ్‌కు మావోయిస్టు నేత కుటుంబం విజ్ఞప్తి
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఎక్స్‌లో లేఖ రాసిన దేవ్‌జీ సోదరుడి కుమార్తె సుమ


2



## ఏపీ శాసనమండలిలో కీలక పరిణామం...

- రాజీనామా వెనక్కి తీసుకున్న డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్
- మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేసిన జకియా ఖానమ్

2



హైదరాబాద్ కేంద్రంగా ఆస్ట్రేలియన్లకు టోపీ..

## రూ.10 కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు!

హైదరాబాద్ మాదాపూర్‌లో నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు

2

### తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు

## మోదీ, రాహుల్..

వివరాలు 2 లో..

- సీఎం రేవంత్ భారీ సన్నాహాలు!
- 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
- ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, ఖర్గేలకు ప్రభుత్వ ఆహ్వానం
- సదస్సులో ‘తెలంగాణ రైజింగ్ 2047’ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ
- క్యూర్, ప్యూర్ జోన్లతో రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక
- జాతీయ నేతలను స్వయంగా కలిసి ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి



# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మోదీ, రాహుల్..

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించాలని నిర్ణయించింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సుకు వారిని ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలవనున్నారు.

ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేసేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో ఒక ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఈ కమిటీ కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన 4,500 మందికి ఆహ్వానాలు పంపగా, 1,000 మంది తమ రాకను ధ్రువీకరించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు.ఈ సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' పేరుతో రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. గడిచిన అనుభవాలను పాఠాలుగా తీసుకుని, భవిష్యత్ తరాల కోసం ఈ దార్శనిక పత్రాన్ని సిద్ధం చేశామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ వంటి సంస్థల సహకారంతో ఈ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు.రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' (%జఖ=జు%)ని ప్రోత్సహించనుంది. అలాగే, ఔటర్ రింగ్ రోడ్డు బయట ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు పరిధిని 'పెరి అర్బన్ రీజియన్ ఎకనామిక్' (%ూఖ=జు%) జోన్‌గా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా మూసీ సుందరీకరణ, మెట్రో రైలు విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ, గ్రీన్‌ఫీల్డ్ హైవే, బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి.

# తిరుమల పరకామణి కేసు

తిరుపతి,డిసెంబర్1

టీటీడీ పరకామణి కేసు విచారణ సోమవారంతో పూర్తి అయినట్టు సమాచారం.. ఈకేసుకు సంబంధించి డిసెంబర్ 2న నివేదికను సమర్పించాల్సిందిగా హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే. దీంతో సీఐడీ అధికారులు మంగళవారం హైకోర్టుకు నివేదికను సమర్పించే అవకాశం ఉంది. హైకోర్టు ఆదేశాల మేరకు పరకామణి కేసును అక్టోబర్ 27న సీఐడీ అడిషనల్ డీజీ రవిశంకర్ అయ్యనార్ నేతృత్వంలో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ కేసులో వైసీపీ ప్రభుత్వ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, అప్పటి ఈవో ధర్మారెడ్డితో పాటు పలువురిని సీఐడీ అధికారులు విచారించారు. మొత్తం 35 మందిని విచారించారు. అలాగే ఈ కేసులో ఫిర్యాదుదారుడు సీఐ సతీష్ కుమార్ విచారణకు వెళ్తూ హత్యకు గురవడం మరో సంచలనమనే చెప్పుకోవాలి. చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, హైదరాబాద్, తిరుపతిల్లో నిందితుడు రవికుమార్, ఆయనకు సంబంధించిన వారి ఆస్తులను పరిశీలించి, వాటి డాక్యుమెంట్లను సీఐడీ సేకరించింది. గత ప్రభుత్వంలో లోక్ అదాలత్ రాజీ నేపథ్యంలో తిరుపతి రెండవ అదనపు కోర్టు సిబ్బందిని కూడా సీఐడీ అధికారులు ప్రశ్నించారు. నేటితో ఈ కేసు విచారణ పూర్తి కానుంది. దీంతో సుమారు 156 పేజీల నివేదికను రేపు హైకోర్టుకు సీఐడీ సమర్పించే అవకాశం ఉంది.

### హైదరాబాద్ కేంద్రంగా ఆస్ట్రేలియన్లకు టోపీ..

# రూ.10 కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు!

**హైదరాబాద్ మాదాపూర్‌లో నకిలీ కాల్ సెంటర్ గుట్టురట్టు**

**ఆస్ట్రేలియన్ యాసలో మాట్లాడి విదేశీయులను మోసం చేస్తున్న ముఠా**

**గత రెండేళ్లలో దాదాపు రూ.10 కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లు**

**తొమ్మిది మంది అరెస్ట్.. పరారీలో ఖమ్మంకు చెందిన ఇద్దరు సూత్రధారులు**

**హవాలా, క్రిప్టో మార్గాల్లో భారత్‌కు అక్రమంగా డబ్బు తరలింపు**

ఆస్ట్రేలియా పౌరులనే లక్ష్యంగా చేసుకొని, వారి యాసలోనే మాట్లాడుతూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్న ఓ భారీ నకిలీ కాల్ సెంటర్ ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో 'రిడ్జ్ ఐటీ సొల్యూషన్స్' పేరుతో నడుస్తున్న ఈ ఫేక్ కాల్ సెంటర్‌పై శనివారం దాడి చేసి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. గత రెండేళ్లలో ఈ ముఠా సుమారు రూ.8 నుంచి రూ.10 కోట్లు కొల్లగొట్టినట్లు పోలీసులు అంచనా వేస్తున్నారు.

ఖమ్మం జిల్లాకు చెందిన ప్రవీణ్, ప్రకాశ్ అనే ఇద్దరు ప్రధాన సూత్రధారులు ఈ మోసానికి తెరలేపారు. ఆస్ట్రేలియన్ పౌరుల కంప్యూటర్ హ్యాక్ అయిందంటూ నకిలీ పాప్-అప్‌లు, ఈ-మెయిల్స్ పంపేవారు. బాధితులు అందులోని కస్టమర్ కేర్ నంబర్‌కు ఫోన్ చేయగానే, ఆ కాల్ హైదరాబాద్‌లోని ఈ ఫేక్ కాల్ సెంటర్‌కు కనెక్ట్ అయ్యేది. ఆస్ట్రేలియన్ యాసలో మాట్లాడటంలో ప్రత్యేక శిక్షణ పొందిన టెలీకాలర్లు, బాధితులను నమ్మించి వారి కంప్యూటర్‌ను రిమోట్ యాక్సెస్ తీసుకునేందుకు 'ఎనీడెస్క్' వంటి అప్లికేషన్లను ఇన్‌స్టాల్ చేయించేవారు.

ఆ తర్వాత బాధితుల ఆన్‌లైన్ బ్యాంకింగ్ ఖాతాల్లోకి లాగిన్ అయి, డబ్బును ఆస్ట్రేలియాలోనే నివసిస్తున్న కొందరు భారతీయ విద్యార్థుల ఖాతాలకు బదిలీ చేసేవారు. అక్కడి నుంచి హవాలా, క్రిప్టోకరెన్సీ మార్గాల ద్వారా ఆ డబ్బును భారత్‌కు తరలించేవారు. ఈ కేసులో ఖమ్మం పట్టణానికి చెందిన ఇద్దరు మేనేజర్లు, కోల్‌కతాకు చెందిన ఏడుగురు టెలీకాలర్లను పోలీసులు అరెస్టు చేశారు. ప్రధాన సూత్రధారులు ప్రవీణ్, ప్రకాశ్ పరారీలో ఉన్నారు. వారి కోసం గాలిస్తున్నారు.

ఈ దాడిలో 12 కంప్యూటర్లు, 21 మొబైల్ ఫోన్లు, ఇతర కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. విదేశాల్లోని విద్యార్థులు, ఎన్నారైలు తమ బ్యాంకు ఖాతాలను ఎవరికీ ఇవ్వొద్దని, అద్దెకు అసలే ఇవ్వరాదని సైబరాబాద్ పోలీసులు హెచ్చరించారు. ఇలాంటి ఖాతాలు సైబర్ మోసాలకు, మనీలాండరింగ్‌కు వాడుకునే ప్రమాదం ఉందని సూచించారు.

## మంత్రులతో పనులు చేయించుకునేటోళ్లను

# గెలిపించుకోండి!

జలసాధన సమితి ఏర్పడి ఎన్ని ఉద్యమాలు చేసినా ఈ లిఫ్ట్‌ను పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఈ ప్రాంతం బిడ్డ ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని, ఎవరినీ అభ్యర్థించాల్సిన అవసరం లేదని, వడ్డించే వాడు పాలమూరు వాడే అయినందున నిధులకు కొరత లేదని చెప్పారు.

తమ ప్రభుత్వం రాగానే రూ.5 వేల కోట్లతో కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించామని, కుట్రలు చేసి, కేసులు వేసి ఏడాదిన్నర ప్రాజెక్టును ఆపారని విమర్శించారు. రూ.14 లక్షల పరిహారం సరిపోదంటే రూ.20 లక్షల పరిహారం ఇచ్చామని, 96 శాతం మంది రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని కొనియాడారు. ఉదండాపూర్ ప్రాజెక్టు సహాయ పునరావాసం అక్కడి ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి కోరిన విధంగా అందజేయనున్నట్లు ప్రకటించారు. కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించుకోవడం తన జీవితంలో అత్యంత సంతోషకరమైన సందర్భంగా ముఖ్యమంత్రి అభివర్ణించారు.

ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత స్థానిక యువతదేనని చెప్పారు.

కాంట్రాక్టర్ పూర్తి చేయకపోతే వీపు విమానం మోత మోగుతుందని చెప్పాలన్నారు. మన పనులు ఇప్పుడు పూర్తి చేసుకోకపోతే ఎప్పటికీ చేసుకోలేమని చెప్పారు. తండాలు, గూడేలు, మారుమూల పల్లెల్లో విద్యకూ తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. భూమి అందుబాటులో లేనిచోట 25 ఎకరాలు భూసేకరణ చేసి, శంకుస్థాపనలు చేస్తున్నామని చెప్పారు. ఇతర పార్టీల పట్ల వివక్ష లేకుండా అన్ని నియోజకవర్గాలకు స్కూళ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ట్రిపుల్ ఐటీ, పాలమూరు వర్సిటీలో ఇంజనీరింగ్, లా కాలేజీ ఏర్పాటు ద్వారా పాలమూరు పిల్లలు సిలికాన్ వ్యాలీని ఏలేలా చేస్తున్నామని చెప్పారు. తాను ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించానని, దీంతో బీఆర్ఎస్ వారు కళ్లలో నిప్పులు పోసుకొని ఆటో వాళ్లను తన మీదకు పంచాయతీకి పంపారని తెలిపారు.

పేద మహిళలు కాయకష్టం చేసుకొని కూడబెట్టుకున్నది గుంజుకోవాలని చూస్తే కర్రు కాల్చి వాత పెడతారని, కళ్లలో కారం, మామిడికాయ తొక్కు పెడతారని హెచ్చరించారు. గతంలో రేషన్‌షాపునకు పోయి తెచ్చుకున్న బియ్యాన్ని ఏనాడూ వండుకొని తినలేదని, పశువుల దాణాకో, రూ.11కి కిలో చొప్పున అమ్ముకోవడానికో వాడేవారని చెప్పారు. ఇప్పుడు తన మనవడు తినే క్వాలిటీ సన్నబియ్యం ఊళ్లో ఆడబిడ్డల పిల్లలకు ఇస్తున్నామని తెలిపారు. ఇప్పుడు రాష్ట్రంలో మూడు పూటలా సన్నబియ్యం తింటున్నారని చెప్పారు. మహిళలకు కరెంటు బిల్లు భారం తప్పించానని, నారాయణపేటలో పెట్రోల్ బంకు పెట్టించానని, 1000 బస్సులిచ్చి ఓనర్లను చేశామని ప్రస్తావించారు. మహిళా సంఘాల ఉత్పత్తులను అమ్ముకోవడానికి హైటెక్ సిటీ పక్కన మూడున్నరెకరాల్లో స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

భవిష్యత్‌లో అమెజాన్‌లో ఆన్‌లైన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు అప్పగించి మహిళలను అంబానీ, అదానీలతో పోటీ పడేలా చేస్తామని ప్రకటించారు. 35 ఏళ్ల వర్గీకరణ సమస్యను పరిష్కరించి మాల, మాదిగలు కలిసి ఉండేలా చేశామన్నారు. వందేళ్ల నుంచి చేయనిది తాము బీసీల లెక్కలు తీసి 56 శాతం బీసీలు ఉన్నారని గుర్తించామని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. రూ.21,653 కోట్లతో రైతు రుణమాఫీ చేశామని, రూ.12 వేల చొప్పున రైతు భరోసా ఇస్తున్నామని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు రూ.8 లక్షల కోట్ల అప్పు చేసిపోతే సంక్షోభంలో రాష్ట్రాన్ని సరైన దిశలోకి నడిపిస్తూ సంక్షేమ పథకాలు కూడా అందిస్తున్నానని చెప్పారు. మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ ముఖ్యమంత్రితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పార్లమెంటులో నాటకాలొద్దు

మొదటిపేజీ తరువాయి

వెలుపల విలేకరులతో మాట్లాడారు. ఉభయసభలు రాజకీయ డ్రామాలకు వేదిక కారాదన్నారు. నిర్మాణాత్మక, ఫలప్రదమైన చర్చలకు వేదిక కావాలని పేర్కొన్నారు. "డ్రామాలు వేసుకోవడానికి బయట చాలా అవకాశాలు ఉన్నాయి. అలా వేసుకునేవారు ఆ పనిని కొనసాగించండి. కానీ, పార్లమెంటు డ్రామాలకు వేదిక కాదు. ఇది ప్రజాసేవ చేసేందుకు వేదిక" అని మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. "నినాదాలు చేసుకోవాలంటే దేశవ్యాప్తంగా చేసుకోండి. కానీ, పార్లమెంటులో మాత్రం విధానాలపై దృష్టి పెట్టండి, నినాదాలపై కాదు" అని ప్రతిపక్షాలకు ప్రధాని హితవు పలికారు. సభ్యులు అవసరమైన చోట నిర్మాణాత్మకమైన, కచ్చితమైన విమర్శలు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పరాజయాల వల్ల కలిగిన అసహనాన్ని పార్లమెంటు కార్యకలాపాలపై చూపకూడదని రాజకీయ పార్టీలకు హితవు పలికారు. మోదీ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఆయన ప్రసంగమే అతిపెద్ద డ్రామా అని ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. ప్రజల సమస్యలను లేవనెత్తడం డ్రామా కాదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక అన్నారు. సమస్యలపై చర్చకు అనుమతించకపోవడమే డ్రామా అని ఆరోపించారు.

**ఉభయసభల్లో గందరగోళం**

దేశవ్యాప్తంగా సర్ నిర్వహణపై, ఢిల్లీ పేలుళ్లపై చర్చించాలని శీతాకాల సమావేశాల మొదటి రోజే ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. విపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. దీంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేశారు. సభ తిరిగి సమావేశమైన తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. తీవ్ర గందరగోళం మధ్యనే ఆర్థిక మంత్రి నిర్మల పొగాకు, పొగాకు ఉత్పత్తులు, పాన్ మసాలాపై సుంకాలను పెంచేందుకు సెంట్రల్ ఎక్సైజ్ సవరణ బిల్లు, ఆరోగ్య భద్రత, జాతీయ భద్రతా సెస్ బిల్లులతో పాటు మణిపూర్ జీఎస్టీ సవరణ బిల్లులను ప్రవేశపెట్టారు. మణిపూర్ జీఎస్టీ బిల్లును సభ మూజువాణీ ఓటుతో ఆమోదించింది. జన విశ్వాస్ సవరణ బిల్లు, దివాలా, ఖాయిలా బిల్లులపై సెలెక్ట్ కమిటీ నివేదికలను కూడా ప్రవేశపెట్టిన తర్వాత సభను మంగళవారానికి వాయిదా వేశారు. ఎస్ఐఆర్‌పై చర్చించాలని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. రాజ్యసభలో కూడా ఎస్ఐఆర్‌పై వాయిదా తీర్మానాన్ని చైర్మన్ రాధాకృష్ణన్ తిరస్కరించడంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చే శారు. ఇదిలా ఉండగా, గత బడ్జెట్‌లో అంచనా వేసినదానికన్నా ఈ ఆర్థిక సంవత్సరం రూ.41వేల అదనపు వ్యయం కానుందని, దీనికి అనుమతించాలని కేంద్రప్రభుత్వం లోక్‌సభను కోరింది. మరోవైపు, పరారీలో ఉన్న 15 మంది ఆర్థిక నేరగాళ్లు ప్రభుత్వ రంగ బ్యాంకులకు రూ.58వేల కోట్లు బాకీ పడ్డారని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంజక్ చౌదరి లోక్‌సభకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయాన్ని పేర్కొన్నారు. బాకీలు చెల్లించాల్సిన వారిలో విజయ్ మాల్యా, నీరవ్ మోదీలు ఉన్నారని చెప్పారు. వారు 12 బ్యాంకులకు రూ.58,082 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపారు. వారి నుంచి ఇంతవరకు రూ.19,187 కోట్లు వసూలు చేసినట్టు చెప్పారు.

**జీపీఎస్ స్పూఫింగ్ నిజమే**

దేశంలోని వివిధ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో జీపీఎస్ స్పూఫింగ్ జరిగింది నిజమేనని కేంద్రం అంగీకరించింది. ఢిల్లీ సహా ముంబై, కోల్‌కతా, హైదరాబాద్, అమృత్‌సర్, బెంగళూరు, చెన్నైలోని విమానాశ్రయాల్లో జీపీఎస్ స్పూఫింగ్, జీఎన్ఎస్ఎస (గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టం) మార్చేందుకు జోక్యం చేసుకున్న ఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపింది.

# దేవ్‌జీని కోర్టులో ప్రవేశపెట్టేలా చూడండి..

**పవన్ కల్యాణ్‌కు మావోయిస్టు నేత కుటుంబం విజ్ఞప్తి**

**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ఎక్స్‌లో లేఖ రాసిన దేవ్‌జీ సోదరుడి కుమార్తె సుమ**

**కోర్టులో హాజరుపరచాలి లేదా లొంగిపోవడానికి అవకాశం కల్పించాలన్న సుమ**

**40 ఏళ్లుగా ఆయన కోసం ఎదురుచూస్తున్నామని లేఖలో ఆవేదన**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి, అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని కోర్టులో హాజరుపరచాలని కోరుతూ ఆయన కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దేవ్‌జీ తమ్ముడి కుమార్తె సుమ 'ఎక్స్' వేదికగా పవన్‌కు ఒక బహిరంగ లేఖను పోస్ట్ చేశారు. "మా పెద్దనాన్న దేవ్‌జీ పోలీసుల కస్టడీలో ఉన్నారంటూ వార్తలు వస్తున్నాయి. ఈ సమాచారం నిజమో కాదో తెలియక మా కుటుంబం తీవ్ర ఆందోళనకు గురవుతోంది. ఒకవేళ ఈ వార్తలు నిజమైతే, దయచేసి ఆయనను కోర్టులో హాజరుపరిచేలా చూడండి లేదా లొంగిపోవడానికి అవకాశం ఇవ్వండి" అని సుమ తన లేఖలో అభ్యర్థించారు. జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన తమ కుటుంబం గత 40 ఏళ్లుగా ఆయన కోసం ఎదురుచూస్తూనే ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."మీపై మాకు చాలా నమ్మకం ఉంది. ఒక అభిమానిగా, జనసేన పార్టీ కార్యకర్తగా మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నాను. మా కుటుంబానికి మీరు తప్పకుండా న్యాయం చేస్తారని విశ్వసిస్తున్నాం" అంటూ పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి సుమ తన లేఖలో పేర్కొన్నారు. దేవ్‌జీ ఆచూకీపై నెలకొన్న ఉత్కంఠ నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యుల అభ్యర్థన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఏపీ శాసనమండలిలో కీలక పరిణామం...

**రాజీనామా వెనక్కి తీసుకున్న డిప్యూటీ చైర్ పర్సన్ జకియా ఖానమ్**

**మండలి డిప్యూటీ ఛైర్మన్ పదవికి ఇటీవల రాజీనామా చేసిన జకియా ఖానమ్**

**పదవీకాలం ఆరు నెలలే ఉన్నందున రాజీనామాతో ప్రయోజనం లేదన్న మండలి చైర్మన్**

**ఛైర్మన్ మోషేన్ రాజు సూచనతో నిర్ణయం వాపసు**

ఆంధ్రప్రదేశ్ శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్ తన రాజీనామాను ఉపసంహరించుకున్నారు. మండలి ఛైర్మన్ కోయ్యే మోషేన్ రాజు చేసిన సూచన మేరకు ఆమె సోమవారం ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఆమె తన పదవిలో యథాతథంగా కొనసాగనున్నారు.కొన్ని రోజుల క్రితం వ్యక్తిగత కారణాలతో జకియా ఖానమ్ తన పదవికి రాజీనామా చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఛైర్మన్ మోషేన్ రాజు ఆమెతో నేరుగా మాట్లాడారు. ఆమె పదవీకాలం మరో ఆరు నెలలు మాత్రమే మిగిలి ఉందని, ఇప్పుడు రాజీనామా చేస్తే కొత్త నోటిఫికేషన్ ఇచ్చి ఎన్నిక నిర్వహించడానికి సమయం ఉండదని వివరించారు. ఈ తక్కువ కాలానికి రాజీనామా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, కావున పదవిలో కొనసాగడమే సరైన నిర్ణయమని సలహా ఇచ్చారు.ఛైర్మన్ సూచనను అంగీకరించిన జకియా ఖానమ్, తన రాజీనామాను ఉపసంహరించుకుంటున్నట్లు అధికారికంగా లేఖ అందజేశారు. ఈ లేఖను ఛైర్మన్ మోషేన్ రాజు వెంటనే ఆమోదించారు. ఈ పరిణామంతో జకియా ఖానమ్ తన మిగిలిన ఆరు నెలల పదవీకాలాన్ని పూర్తి చేయనున్నారు.

# మంత్రి కోమటిరెడ్డిని భర్తరఫ్ చేయాలి



**-అఖిల భారత యాదవ మహాసభ యువజన విభాగం ప్రతినిధులు**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్01 అక్షరం న్యూస్**

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరాఫ్ చేయాలని అఖిల భారత యాదవ యువజన సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవన్లో జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన పత్రిక సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేణి రాజేందర్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీలారపు పర్వతాలు యాదవ్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవులు మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లమ్మ గూడెం గ్రామంలో యాదవ కుటుంబంకు చెందిన మామిడి లక్ష్మి, మామిడి గిరి యాదవులపై మంత్రి అనుచరుడు ఉట్కూరి సందీప్ ప్రవర్తించిన అనాగరిక ఘటనను ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. నిందితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే యాదవుల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టి, వారికీ బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఇట్టి సంఘటనలను ప్రోత్సహిస్తున్న ఆ జిల్లా మంత్రి కోమిటిరెడ్డి వెంకటరెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని, పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీని, రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే ఏ సంఘటనలకు పాల్పడతారో ఆ సంఘటనలతోటే వారికి ప్రతి చర్యగా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ అవమాన సంఘటనకు బాధ్యత వహించి ఆ అభ్యర్థిని ఏకగ్రీవంగా సర్పంచ్ గా ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా యాదవులు ఎదుగుతున్న క్రమాన్ని తట్టుకోలేక ఇలాంటి చిల్లర ఘటనలకు పాల్పడుతున్నారని ఇకముందు ఏ సందర్భంలో అయినా ఎవరైనా ఇలాంటి దాడులకు పాల్పడితే అదే దాడితో వారికి బుద్ధి చెప్తామని దీనికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పోసాని శ్రీనివాస్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా కార్యదర్శి దారవేణి పోచం యాదవ్, మంద భాస్కర్ యాదవ్, రామగుండం యాదవ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్, గౌర్రెల కాపరుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు దాడి చంద్రమౌళి యాదవ్, యువజన విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తమ్మినవేని కుమార్ యాదవ్ ప్రధాన కార్యదర్శి నాగరాజు యాదవ్, జిల్లా నాయకులు దారవేణి రాజు యాదవ్, గట్టయ్య యాదవ్, కేశవులు యాదవ్, సత్యం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 4 హౌస్ ల విభజనతో విద్యార్థులకు మేలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-100% పన్ను వసూలు పై అధికారులు దృష్టి సారించాలి**

**-పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేలా పాఠకులు గ్రంధాలయాన్ని వినియోగించుకోవాలి**

**-పెద్దపెల్లి పట్టణ పరిధిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-01 అక్షరం న్యూస్**



పాఠశాలల్లోని విద్యార్థులను 4 హౌస్ లో కింద విభజించడం తో వారికి మేలు జరుగుతుందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం పెద్దపల్లి పట్టణంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా గ్రంథాలయం, పురపాలక భవనం, రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. మున్సిపల్ ఆఫీసులో పట్టణ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ సమీక్షించారులి. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ప్రభుత్వ విద్య సంస్థల్లో పిల్లలను 4 హౌసెస్ గా విభజించామని, రెడ్ హౌస్ కు అబ్దుల్ కలాం పేరు, గ్రీన్ హౌస్ కు శకుంతల దేవి, బ్లూ హౌస్ కు సి.వి.రామన్, యేల్లో హౌస్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు పెట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. పిల్లలు వ్యక్తిత్వ వికాసం పెంచేందుకు, నాయకత్వ లక్షణాలు ఇంప్రూవ్ చేసేందుకు ఈ హౌస్ ల మధ్య వ్యాసరచన పోటీలు, క్విజ్ కాంపిటీషన్, క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పెద్దపల్లి జెడ్పిహెచ్ఎస్ బాలురు పాఠశాలలో ముందుగా నాలుగు హౌస్ లను ఏర్పాటు చేసిన పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు. 4 హౌస్ ల వ్యవస్థ ద్వారా పిల్లలతో మొక్కల పెంపకం వంటి సమాజ బాధ్యత సేవ కార్యక్రమాల వైపు కూడా దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అక్కడ పాఠకులకు అవసరమైన వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోటీ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరై పెండింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో పాత నీటి ట్యాంకరు కూలుస్తున్న విషయం ప్రజలకు తెలియజేయాలని, నూతన వాటర్ టాంకర్ నిర్మించే వరకు త్రాగునీటి సమస్య రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మార్చి 31 నాటికి పెద్దపల్లి పట్టణంలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్, నీటి పన్ను, ఇతర పన్నుల సేకరణ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 100% వసూలు చేయాలని అన్నారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, బహిరంగ ప్రదేశాలు చెత్త వేస్తే భారీ జరిమానాలు విధించాలని అన్నారు.అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించి, పాత ట్యాంకర్ కూల్చివేత, నూతన ట్యాంకర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎం ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఎయిడ్స్ అవగాహన ర్యాలీ, సమావేశం

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 1 అక్షరం న్యూస్**



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ మరియు సెమినార్ నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి అయ్యప్ప స్వామి ఆలయం కూడలి వరకు ర్యాలీ చేపట్టి, అక్కడి నుండి సిరి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పాల్గొన్నారు.ర్యాలీకి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ గారు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎ??.ఐ.వి./ఎయిడ్స్పై విద్యార్థులు, యువతలో సరైన అవగాహన ఉండాలని, డ్రగ్స్కు దూరంగా ఉండాలని సూచించారు. వాడిన సిరింజీలు, అసురక్షిత లైంగిక చర్యలు, డ్రగ్స్ వినియోగం వంటి అంశాలు ఎచ్.ఐ.వి. వ్యాప్తికి ప్రధాన కారణాలని తెలిపారు.అసురక్షిత లైంగిక చర్యలు మగ%-%మగ, ఆడ%-%ఆడ లేదా మగ%-%ఆడ మధ్య ఉన్నా ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశముందని వివరించారు. రక్త మార్పిడి ముందు స్క్రీనింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని, సేవింగ్ బ్లేడ్స్ను పంచుకోవద్దని సూచించారు.ఎచ్.ఐ.వి. స్క్రీనింగ్ను అందరూ చేయించుకోవాలని, పాజిటివ్ వచ్చిన వారు ఎ.ఆర్.టి. మందులు క్రమం తప్పకుండా వాడితే వైరల్ లోడ్ తగ్గి ఆరోగ్యంగా జీవించవచ్చని చెప్పారు. రామగుండం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని ఎ.ఆర్.టి. సెంటర్లో ఉచితంగా మందులు లభిస్తున్నాయని తెలిపారు.టి.బి.%-%ఎచ్.ఐ.వి. మధ్య పరస్పర సంబంధం ఉండడంతో రెండు పరీక్షలను సమయానికి చేయించుకోవడం ఎంతో ముఖ్యమని వాణిశ్రీ సూచించారు. జిల్లాలోని ఎన్జీఓలు, నెట్వర్క్లు, సి.బి.ఓలు వైద్య సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎచ్.ఐ.వి. నివారణలో విశేష సేవలు అందించిన డాక్టర్ సింధూర, కౌన్సిలర్ సత్యానందం, ఎల్.టీ.లు సుకుమార్, రాజేష్ కుమార్, సఫియా, ఎస్.టి.ఎస్. తిరుపతి తదితరులకు ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులను కూడా సత్కరించారు. తెలంగాణ సాంస్కృతిక కాళజాతార సభ్యులు ఎయిడ్స్ అవగాహనపై పాటలతో సందేశం అందించారు.

కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. ఆర్. రాజమౌళి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ఎ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్ నీలిమ, సి.బి.ఓ. ప్రతినిధులు, పాజిటివ్ నెట్వర్క్ సభ్యులు, కాలేజీల విద్యార్థులు, లెక్చరర్లు, ఎం.ఎల్.హెచ్.పీలు, ఏ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించినబండి ప్రకాష్

**మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన కలెక్టరేట్ ఏవో**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబరు 1 అక్షరం న్యూస్**

కలెక్టరేట్ పరిపాలన అధికారిగా సోమవారం రోజున బండి ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ పరిపాలన అధికారిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.

అనుభవం కలిగిన బండి ప్రకాష్ కలెక్టరేట్ ఏవో కావడం పట్ల కలెక్టరేట్ అధికారులు సిబ్బంది హర్షం వ్యక్తం చేయడంతో పాటు స్వయంగా వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.



# రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐ.పి.ఎస్. విద్యార్థులు.




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) , డిసెంబర్ 01,అక్షరం న్యూస్**

రాష్ట్రస్థాయి ఎస్.జి.ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 17 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు సి హెచ్ ఖుషి, ఎండి అష్రఫ్, బి మణికంఠ, జి సుశాంత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 1 నుండి 3 వ తేదీ వరకు ఖమ్మం లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక య్యారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలి.

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు.**



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) , డిసెంబర్ 01,అక్షరం న్యూస్**

సి.ఐ.టి.యు. తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల గోడ పోస్టర్ను సోమవారం రోజు సుల్తానాబాద్ పట్టణం లో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను యజమానులకు బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను తెచ్చిందని వీటిని వెంటనే రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను రాష్ట్ర ప్రభుత్వం అమలుకు పూనుకోవడం తగదని అన్నారు, కార్మిక వర్గం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని ఈ నేపథ్యంలో డిసెంబర్ 7, 8, 9 మూడు రోజులపాటు మెదక్ పట్టణంలో సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు జరుగుతున్నాయని, డిసెంబర్ 7న కార్మిక ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ముఖ్య అతిథులుగా సిఐటియు అఖిలభారత అధ్యక్షురాలు కె,హేమలత జాతీయ నాయకులు బి,వి, రాఘవులు,ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు, కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడుతున్న సిఐటియు రాష్ట్ర మహాసభల జయప్రదానికి అన్ని రంగాల ఉద్యోగులు, కార్మికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, మల్లేష్, సురేష్, రాజయ్య, రామ్మూర్తి, లక్ష్మణ్, నర్సింగ్, పాపయ్య, జయరాజ్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్, మధు, ఓదెలు, రాజలింగు, నాగయ్య, రాములు, రాజేశ్వరి, న్యాతరిలక్ష్మి, గంగమ్మ, లక్ష్మి, భాగ్య, లత, సంధ్య, రామ, లత, రాజమణి, సువర్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్ లో భగవద్గీత దినోత్సవ వేడుకలు




**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 01 అక్షరం న్యూస్**

గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో భగవద్గీత దినోత్సవంను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మరియు కరస్పాండెంట్ రజనీ దేవి ఎంతో ఘనంగా నిర్వహించారు కార్యక్రమం భక్తి, ధర్మం జ్ఞానం, విలువలతో నిండిపోయింది ఈ సందర్భంగా విద్యార్థులు భగవద్గీత 6వ అధ్యాయాన్ని పూర్తిగా చదివి, శ్లోకాలను శుద్ధోచ్చరణతో పారాయణం చేశారు. శ్లోకాల భావం పిల్లలలో ధర్మబోధ, నియమం, ధైర్యం, నైతిక విలువలను పెంపొందించేలా మార్గనిర్దేశనం చేసింది తెలుగు మేడం సృజన గారు భగవద్గీతలోని ముఖ్య సారాంశాన్ని పిల్లలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. శ్రీకృష్ణ భగవానుడు చెప్పిన సనాతన ధర్మం, మనిషి జీవితంలో కష్టాలను ఎలా ఎదుర్కోవాలి, ఎలా గుణాలను అలవర్చుకోవాలి, ఎలా ధర్మపథంలో నిలబడాలి అనే సందేశాలను సమగ్రంగా వివరించారు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ప్రియాంక గారు నిజ జీవితంలో జరిగిన ఒక ప్రేరణాత్మక కథ ద్వారా సనాతన ధర్మం అర్థం, దాని విలువ, మరియు పిల్లలు పాటించాల్సిన సత్యం, దయ, క్రమశిక్షణ, వినయం వంటి గుణాలను వివరించారు. పిల్లల్లో శ్లోకాలు నేర్చుకునే ఉత్సాహాన్ని అభినందిస్తూ శ్లోకాలు నేర్చుకునే పిల్లలు విలువలను ఆచరిస్తూ వెలుగులు నింపే పౌరులవుతారు అనే సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పర్వదినాన్ని విజయవంతంగా మార్చారు. భగవద్గీత బోధనలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం, నైతికత, వ్యక్తిత్వ వికాసానికి ఎంతో తోడ్పడతాయని వారు అభిప్రాయపడ్డారు%అ%పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలియజేసింది

# ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యానికి తావులేదు

## పెద్దపల్లి డీఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్ 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్, కూనారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయం సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశానికి డీఎంహెచ్ఓ డాక్టర్ వి. వాణిశ్రీ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ గారు మాట్లాడుతూ
వైద్య, ఆరోగ్య సిబ్బంది విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హితవు పలికారు. క్షేత్రస్థాయి సిబ్బంది తమ ఫిక్స్డ్ టూర్ ప్రోగ్రామ్ ప్రకారం పర్యటనలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. సూపర్వైజర్లు తమ పరిధిలోని అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు స్థితిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు.

ఉపకేంద్రాల వారీగా ప్రగతి నివేదికలను పరిశీలించిన ఆమె, పనితీరు వెనుకబడిన సిబ్బందికి కఠినమైన హెచ్చరికలు జారీ చేశారు. ఇదే విధంగా కొనసాగితే పరిపాలనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

అలాగే వైద్య అధికారులు ప్రతి ఆరోగ్య కార్యక్రమంపై సిబ్బందితో క్రమం తప్పకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించి, సేవల నాణ్యతను పెంపొందించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో ఓపి సంఖ్య పెంపు, సాధారణ ప్రసవాల శాతం వృద్ధి, అత్యవసర ఔషధాల (ఎ.ఆర్.వి. సహా) లభ్యతను ఎప్పటికప్పుడు నిర్ధారించడం అత్యంత ముఖ్యం అని పేర్కొన్నారు.

సమీక్షా సమావేశంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ ఆర్. రాజమౌళి, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, కూనారం మరియు శ్రీరాంపూర్ పీహెచ్‌సీ వైద్య అధికారులు, సూపర్వైజర్లు, ఎ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలి

కలిసికట్టుగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి.



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబరు 1 అక్షరం న్యూస్**

డిసెంబర్ నెలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో తన నివాసంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించి
పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడిసెంబర్ మాసంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులందరూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని అలాగే ప్రతిపక్షాలు అవలంబించే తీరును ప్రజలకు ఎప్పటికప్పుడు తెలుపుతూ చైతన్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోసం కట్టుదిట్టంగా పని చేయాలని గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మరియు మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మార్కెట్ డైరక్టర్లు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు ..

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం నిషేధం: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబరు 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. లిలిఈ నిషేధాజ్ఞలు 01-12-2025 నుండి 01-01-2026 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీూ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి గారు హెచ్చరించారు
డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు....
రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడిగించామని కమిషనర్ అంబర్ కిషోర్ఝా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. లిఈ నిషేధాజ్ఞలు 01-12-2025 నుండి 01-01-2026 వరకులి కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) %దీచీూ% 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (%ఖ% )నుండి (%ట% ) మరియు 22 (2) (%ఖ) �d ( ఎ), d% 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 %చీశీ ×శ% ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది లి01-12-2025 ఉదయం 6:00 నుండి 01-01-2026 ఉదయం 6 గంటల వరకులి ఆమలులో వుంటుంది. అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటన లో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాము. మరియు శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు

# కుటుంబ వ్యవస్థను కాపాడే బాధ్యత ఇంటి మహిళలదే


**-శిశుమందిరాలు సంస్కార కేంద్రాలు..**
**-మాతృశక్తి ప్రాంత సహసంయోజక్ శ్రీవాణి..**




**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 1 అక్షరం న్యూస్**

శిశుమందిరాలు విద్యార్థుల్లో సంస్కారాన్ని నింపే కేంద్రాలని విశ్వహిందూ పరిషత్ మతృశక్తి ప్రాంత సహ సంయోజక్ శ్రీవాణి ఉద్ఘాటించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేళ్ళ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శ్రీసరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యాభారతి అఖిల భారతీయ శిక్షాసంస్థ ఆధ్వర్యంలో సప్తశక్తి సంఘం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ, మహిళలో దాగివున్న సప్తశక్తులు, కుటుంబ ప్రభోదన్, పర్యావరణంపై భారతీయ దృష్టికోణాన్ని వివరించారు. భారతీయ సనాతన ధర్మ ఆచారాలను మహిళలు ఖచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుటుంబ వ్యవస్థను కాపాడే బాధ్యతను ఆదర్శవంతమైన ఇంటి మహిళగా స్వీకరించాలన్నారు. పిల్లలు సక్రమమార్గంలో పెరగాలన్నా, వారిని ఆదిపరాశక్తులుగా తీర్చిదిద్దాలన్న ఇంట్లో మహిళలదే కీలకపాత్ర అన్నారు. విద్యాభారతి పేరున దేశంలోని అనేక ప్రాంతాల్లో విద్యాసంస్థలను నెలకొల్పి భావిభారత పౌరులుగా పిల్లలను తయారు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం మాతృశక్తి జిల్లా కార్యవాహ తారాబాయి మాట్లాడుతూ, దేశంలో ఉన్నతిలో మహిళల పాత్రపై అభిప్రాయాలను మహిళలతో పంచుకున్నారు. అనంతరం కుటుంబ ప్రభోదనులో భాగంగా ఉమ్మడి కుటుంబాలన్ని నడిపిస్తున్న సత్తెమ్మను, స్వయంఉపాధితో రాణిస్తున్న లహరి బోటిక్స్ సంధ్య, తోడుపునూరి కమలకు సన్మానం చేశారు. ఈ సమ్మేళనానికి గండు స్రవంతి అధ్యక్షత వహించగా, పాఠశాల ప్రధానాచారిణి మోర మంజుల, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి నియోజకవర్గంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబరు 1 అక్షరం న్యూస్**

పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి పట్ల ఆకర్షితులై, స్థానిక శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ప్రజా సేవా కార్యక్రమాలకు మంత్రముగ్దులై, భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, కార్యకర్తలు బుధవారం భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన %దీ=ూ% నాయకులు వేల్పుల మనోహర్, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ ఆలువాల దామోదర్ రెడ్డి, దాసరి చంద్రమౌళి రెడ్డి, వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, ఆలువాల రాజిరెడ్డి, వేల్పుల సతీష్, బిరుదు మల్లేశం, కంది ఓదెలు, రాపోలు శంకర్, పిండ్యాల జనార్ధన్ రెడ్డి, ఇరుమల్ల హన్మంత్, కూర భూంరెడ్డి, వేల్పుల అంజయ్య, పబ్బతి నారాయణ రెడ్డి, మరాటి లింగయ్య, అవునూరి జితేందర్, అవునూరి సుమన్, మరాటి కనుకయ్య, అవునూరి అజయ్, గొట్టే మల్లేశం, బొల్లం అంజయ్య, శ్రిరాల రాములు, మరాటి మహేందర్, అదెలా రవి, అవునూరి రాజేశం, అవునూరి అనిల్, బొంకురి కొమురయ్య, అవునూరి తిరుపతి, అవునూరి అరవిందు, గద్దల సతీష్ తదితరులతో పాటు 100 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు స్వయంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల అభివృద్ధి, సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. ప్రజల ఆశీస్సులతో పెద్దపల్లి అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తాం" అని తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ సహా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంబులాద్రి దేవస్థాన ప్రాంగణంలో ఎన్ టి పి సి మాజీ ఉద్యోగుల కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్‌టీపీసీ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం ఉత్సాహభరితంగా జరిగింది. పెద్దపల్లి సమీపంలోని నిమ్మనపెల్లి గ్రామంలోని శ్రీ నంబులాద్రి స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత జనవరిలో (5.1.2025) అధిక పెన్షన్ అనుమతుల విషయంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా సాఫల్యం సాధించాలని ఆకాంక్షిస్తూ సంఘం అధ్యక్షులు ఆకుల రాంకిషన్ కట్టిన ముడుపును ఈ రోజు విప్పి, అధిక పెన్షన్ మంజూరు కావడాన్ని పురస్కరించుకుని సభ్యులు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు. ఇంకా అధిక పెన్షన్ పొందని విశ్రాంత ఉద్యోగుల కోసం కూడా సంఘం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని నాయకులు తెలిపారు. వీరి సమస్యలు త్వరితగతిన పరిష్కరించబడాలని మరోసారి నంబులాద్రి స్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.
ఈ సమావేశానికి అధిక పెన్షన్ వచ్చిన వారు, రానివారు, అలాగే రామగుండంలో పనిచేసి వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై పూజలు చేసి సమావేశాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు ఆకుల రాంకిషన్ అధ్యక్షత వహించగా, తిరుమలసురేందర్, చెప్యాల శ్రీపతి రావు, దుర్గం నర్సయ్య, మంగళంపల్లి రాంనారాయణ, దేవ లాలయ్య, హెచ్.వి. గోపాల్ రెడ్డి, ఏడెల్లి వెంకటేశ్వర్లు
తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా తరలిస్తున్న 300 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**– ఆంధ్ర నుంచి చతిస్గఢ్ కు వెళ్తుండగా పట్టుకున్న పోలీసులు**

**చంద్రుగొండ డిసెంబర్ 01**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా లారిలో తరలిస్తున్న 300 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి చతిస్గడ్ రాష్ట్రానికి సిజి 17 కే జెడ్ 8355 లారీలో అక్రమంగా తరలిస్తున్న 300 క్వింటాల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. సోమవారం ఉదయం చంద్రుగొండ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా ఉన్న లారీని పరిశీలించగా అందులో రేషన్ బియ్యాన్ని కనుగొన్నారు. వెంటనే లారీని పోలీస్ స్టేషన్ లో పెట్టి పోలీసులు పూర్తి విచారణ చేపడుతున్నారు.



# మానే'పట్ల స్థానికులు సానుకూలం

- వివాద రహితుడు, పట్టణ అభివృద్ధి కాముకుడు
- అన్ని వర్గాల ప్రజలకు హితుడు
- మచ్చలేని ఉద్యమ నేత
- వేలెత్తి చూపించలేని వైనం
- అందుకే స్థానికులు 'మానే' వైపే



భద్రాద్రి కొతగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 1 /అక్షరం న్యూస్ : మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలు దాదాపు 12 ఏళ్ల తర్వాత జరుగుతుండటంతో స్థానికుల్లో హర్షాతిరేకం వ్యక్తం అవుతోంది. అయితే ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, సిపిఎం, గోండ్వానా దండకారణ్య పార్టీ కూటమిగా ఏర్పడ్డాయి. సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన మానే రామకృష్ణ పట్ల స్థానికులు సానుకూలంగా ఉన్నట్లు అవగతం అవుతోంది. వీఆర్వో గా గతంలో పనిచేసి ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి మానే రామకృష్ణ తెలంగాణ ఉద్యమ పార్టీ బిఆర్ఎస్ తరఫున 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. అనంతరం రెండుసార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ రాకపోయినప్పటికీ పార్టీని మాత్రం వీడలేదు. పార్టీని అంటిపెట్టుకొని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సఫలీకృతులయ్యారు. భద్రాచలం పట్టణంలో మానేకు మంచి పేరే ఉంది. గిరిజనేతరులు ఈ పట్టణంలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు. వీరందరికీ మానే నాయకత్వంపై సంపూర్ణ విశ్వాసం ఉంది. అందరితోనూ కలిసి ఉండటం, ఎటువంటి రిమార్కు కూడా తనపై లేకపోవటం మానేకు ఈ ఎన్నికల్లో కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. మానే చక్కని వ్యక్తిత్వమే ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు లభిస్తుందని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. హంగు ఆర్భాటం లేకుండా మానే నడవడిక, జీవన విధానం స్థానికులను ఆకట్టుకుంటోంది. ఎటువంటి వివాదాల్లో కూడా మానే తలదూర్చలేదు. భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ కూర్చి మానేకే ఆనుతుందని, హుందా వస్తుందని పలువురు మానే వైపే చూస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలతో మానేకు సత్సంబంధాలు ఉండటం కూడా కలిసి వచ్చే అంశంగా పలువురు భావిస్తున్నారు. మానే రామకృష్ణ సర్పంచ్ గా గెలిస్తే పట్టణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దటం హాయ్ ఏమన్నా ప్రచారం స్థానికంగా జరుగుతోంది. రాజకీయాలకతీతంగా 'మానే'ను గెలిపించుకోవడానికి పట్టణ పెద్దలు, అన్ని వర్గాల ప్రజలు సంసిద్ధంగా ఉన్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి అవగతం అవుతోంది.

# కుల సమీకరణాల చుట్టూ రాజకీయం!





- **కుల సంఘాల వద్ద కు బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -01(అక్షరం న్యూస్ )

పల్లెల్లో పంచాయతీ ఎన్నికల సందడి ఊపందుకుంది. పోటీ చేయాలనుకునే ఆశావహులు మద్దతు కూడగట్టుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు ముఖ్య కార్యకర్తలు, అనుచరులతో చర్చలు జరుపుతున్నారు. ?మరోవైపు ఆశావహులు దృష్టి అంతా కుల సంఘాలపైనే కేంద్రీకృతమైంది. గ్రామాల్లోని వివిధ కుల సంఘాలను ఏకం చేసే పనిలో పడ్డారు. కుల సంఘాల సభ్యుల్లో ప్రముఖులను మచ్చిక చేసుకునేందుకు తయిలాలు ప్రకటిస్తున్నారు.జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థుల విజయ అవకాశాలపై కుల సంఘాలు ప్రభావం చూపే అవకాశం ఉండటం తో సోమవారం ముస్తాబాద్ మండల వ్యాప్తంగా సర్పంచ్ బరిలో నిలిచే అభ్యర్థులు వారి పార్టీ శ్రేణులతో కలిసి వివిధ కుల సంఘాలను కలిసారు.ప్రతి నెల 1వ తేదీ నా గ్రామాలలో కుల సంఘాలు చిట్టి వేసుకొని ప్రత్యేక సమావేశం ఏర్పటు చేసుకుంటారు. దీనిని సర్పంచ్ బరిలో ఉన్న అభ్యర్థులు కుల సంఘాలను ఆకట్టుకునే ప్రయత్నాలను కొనసాగించారు.ప్రధానంగా ఎస్సీలు, మున్నూరు కాపులు, పద్మ శాలిలు, గౌడ, ముదిరాజ్,వంజరి, కమ్మరి,విశ్వ బ్రాహ్మహణులు,యాదవులు, రజకులు,నాయి బ్రాహ్మణ,వడ్డెర,ముస్లిం,ఇతర కులాల వారు గ్రామీణ ప్రాంతాలలో ఎక్కోవ ఉండడం తో ఆశావాహులు వారి మీద ఆశా పెట్టుకున్నారు.దీనితో ఒకరి తరువాత ఒకరు కుల సంఘాల వారిని కలిసి తాయిలాలు ప్రకటించారు. సంఘ భవనాలకు మరమ్మత్తులు, బోర్ వేయించడం, ఆలయ లకు పలు సౌకర్యాలు కల్పించడం, ఇలా ఎన్నో రకాల హామీలను అభ్యర్థులు ఇచ్చినట్లు సమాచారం. చాలా గ్రామాల్లో కుల సంఘాల పెత్తనం ఇంకా కొనసాగుతుండం తో తమ వైపు తిప్పుకుంటే విజయం తమదే అనే దీమాలో నాయకులు ఉన్నారు. కుల సంఘాలకు గాలం వేసి సునయాసంగా విజయం సాధించవచ్చుననే భావనలో ఉన్న నాయకులు కుల సంఘాల మద్దతు కూడా గట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. మరి కొన్ని చోట్ల ఒకే కులానికి చెంది నా ఇద్దరు, ముగ్గురు సర్పంచ్ బరిలో ఉండడం తో సమావేశం అయి ఒక్కరే ఉండే విధంగా నచ్చచెప్పే ప్రయత్నం చేశారు ఏది ఏమైనా కుల సంఘాల ప్రభావం స్థానిక సంస్థల ఎన్నికల్లో తీవ్రంగా ఉండబోతుందని చెప్పవచ్చు.

## తెలంగాణ అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 16 వ వర్ధంతి వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 01(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు కిష్టయ్య ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి జోహార్ ముదిరాజ్ కిష్టయ్య ముదిరాజ్ అని నినాదాలు చేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమ తొలి అమరుడు అమరజీవి పుట్టకొక్కుల పోలీస్ కానిస్టేబుల్ కిష్టయ్య ముదిరాజ్ తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ కానిస్టేబుల్ కిష్టయ్య అని చెప్పుకోవడం ఎంతో గర్వంగా ఉందని తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతాచారి ఆత్మహత్యకు ప్రయత్నించి హాస్పటల్లో చికిత్స పొందుతున్న తరుణంలో చలించిపోయిన పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ డిసెంబర్ 1న తన సర్వీస్ రివల్ వారితో కాల్చుకొని ఆత్మబలిదానం అయ్యారని చెప్పారు 19 సంవత్సరాల సర్వీస్ లో 17 సార్లు పోలీస్ శాఖ ద్వారా ప్రశ్నసల అవార్డు అందుకున్న కిష్టయ్య తెలంగాణ ఆకాంక్ష నెరవేరాలన్న సంకల్పంతో అమరత్వం పొందాడని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పని సుదర్శన్ ముదిరాజ్ సంఘం జిల్లా డైరెక్టర్ చిట్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఓదెల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంద కొమరయ్య ముదిరాజ్ సురేష్ ముదిరాజ్ సంఘం సెక్రటరీ ఓదెల తూడి మదనయ్య ముదిరాజ్ తుడి శ్రీధర్ ముదిరాజ్ తోపాటు బీరం రవి జి మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినికి అభినందనలు




ఓదెల పెద్దపల్లి డిసెంబర్ 01(అక్షరం న్యూస్)

ఓదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని మేకల భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో అభినందించిన ప్రధాన ఉపాధ్యాయురాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని చదువుతోపాటు ఆటల్లో కూడా ఎంతో శ్రద్ధగా ఆడుతూ రాష్ట్రస్థాయికి ఎదగడం చాలా అభినందనీయమని ప్రతి విద్యార్థికి పట్టుదలతో చదివిన ఆటలు ఆడిన ఉన్నత స్థాయికి ఎదగడం పెద్ద కష్టమేమి కాదని దానికి నిదర్శనమే ఈ భాగ్యలక్ష్మి అని అన్నారు ఈ సందర్భంగా పిటి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 2 నుండి 5 తారీఖు వరకు నల్లగొండ లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో భాగ్యలక్ష్మి పాల్గొంటుందని అన్నారు కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పద్మ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పిటి రాజేందర్రెడ్డి పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన ఆయా పార్టీల నాయకులు



మద్నూర్ / డిసెంబర్ 01 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గంలోని ఆయా గ్రామాల నుండి ఇతర పార్టీల నాయకులు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది. సోమవారం రోజున మెనూర్ గ్రామంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గోవింద్ గృహంలో ఆయా గ్రామాల యువకులు నాయకులు బి ఆర్ ఎస్ పార్టీలో చేరి పార్టీ బలోపేతం కావడం జరుగుతుంది. బి. ఆర్ ఎస్. పార్టీలో చేరిన ఇతర పార్టీ నాయకులు మాట్లాడుతూ గత 9 సంవత్సరాల కాలంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం, అన్ని వర్గాల అభివృద్ధి జరిగిన విషయాన్నీ తెలియ జేసీ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు. బి ఆర్ ఎస్ హయాంలో విద్యా, వైద్యం, వ్యవసాయ రంగం అన్ని రంగాలలో ముందజలో ఉన్నదని తెలిపారు. స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీలతో గెలుపుంచుకుంటాం అనీ తెలిపారు. హన్మంత్ షిండే నాయకత్వం వర్ధిల్లాలి అనీ తెలియ జెశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, మద్నూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బస్సీ పటేల్, ప్రధాన కార్యదర్శి గోవింద్, సూసైటీ మాజీ చైర్మన్ పాకల్ వార్ విజయ్, చిన్న శక్కారగా మాజీ సర్పంచ్ గఫ్ఫార్ పటేల్, ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి, నిర్మాణం పూర్తి చేసి చూపిస్తా..సర్పంచ్అభ్యర్థి

- పూనెం ప్రదీప్ కుమార్ హామీ.
- భద్రాచలం పంచాయితీని అభివృద్ధి చేయటంతో పాటు అంబేద్కర్ భవన్ నిర్మాణం పూర్తి చేస్తా..
- అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మూడు రోజుల నిరాహార దీక్ష చేసి నిధులు సాధించా.
- చిత్తశుద్ధి లేని పార్టీల వల్ల పనులు నిలిచిపోయాయి.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 1/ అక్షరం న్యూస్ : పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ లో గత 25 సంవత్సరాల నుండి ఎటువంటి పురోగతి లేకుండా పడి ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని ఒక్క సంవత్సరం లోపు పూర్తి చేసి భద్రాచలం ప్రజలకు అందజేస్తానని భద్రాచలం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ హామీ ఇచ్చారు. సుమారు 25 సంవత్సరాల క్రితం నుండి ఖాళీగా ఉన్న స్థలంలో సున్నం రాజయ్య భద్రాచలం శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ప్రాంతంలో తాను, అల్లాడి పౌల్ రాజు, కొంతమంది మిత్రులతో కలిసి మూడు రోజుల పాటు నిరాహార దీక్ష చేసి సున్నం రాజయ్యకు వినతిపత్రం అందించడం జరిగిందని, దానికి స్పందించిన సున్నం రాజయ్య అసెంబ్లీలో ప్రస్తావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియం అండ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు. అయితే అప్పటినుండి అనేక ఆటుపోట్ల మధ్య కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయి ఉండడం బాధాకరమన్నారు. అనేకమంది అంబేద్కర్ అభిమానులు అంబేద్కర్ భవన్ ను పూర్తి చేయమని ఎన్నో వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. జరగనున్న సర్పంచ్ ఎన్నికలలో తనకు ఓటు వేసి గెలిపించినట్లయితే ఒక సంవత్సరంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తానని ఆయన హామీ ఇచ్చారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడంతోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణం అసంపూర్తిగా ఉండి భారతరత్న, బాబాసాహెబ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు అవమానం కలిగేలా ఉందన్నారు. ఓటు వేయండి. ఒక్క అవకాశం ఇవ్వండి అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ మీకు అందుబాటులోకి తీసుకువచ్చి అతి తక్కువ ఖర్చులో అన్ని కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని ఆయన తెలిపారు.

## అధికారం పార్టీకి కొమ్ము కాస్తున్న ఎన్నికల అధికారులు

- **బిఆర్ఎస్ పార్టీ ఆరోపణ.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 1/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ ఎన్నికల విషయంలో అధికార పార్టీకి స్థానిక ఎన్నికల అధికారులు కొమ్ముకాస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేసేందుకు నిబంధనలు అనుసరించి అనర్హుడైనప్పటికీ స్క్రూట్ నీలో అతని పేరు తొలగించకుండా అధికార పార్టీ వత్తిల్లకు ఎన్నికల అధికారులు తలవంచటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలను ఎందుకు తుంగలో తొక్కారని ఆయన ఆరోపించారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరమని ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. ఎన్నికల నిర్వహణకు తాము సహకరిస్తూ ఉంటే ఎన్నికల అధికారులు ఈ రకంగా అధికార పార్టీకి వత్తాసు పలకటం, అనర్హులను సమర్థించటం ప్రజాస్వామ్య వ్యవస్థలో సబబు కాదని ఆయన హితవు పలికారు. కాంగ్రెసు, బిజెపి పార్టీలు రెండు ఒకటేనని డ్రామాలాడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు.

# రామగుండం నగరపాలక సంస్థ అభివృద్ధి పనులపై సమీక్షించిన ఎమ్మెల్యే

జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ సోమవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీమతి అరుణశ్రీ తో సమావేశమై రామగుండం అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, భవిష్యత్ ప్రణాళికలు, ప్రజా సౌకర్యాల మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. తరువాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కళ్యాణ్ నగర్ ప్రాంతంలో పర్యటించి, జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. పనుల నాణ్యత, వేగం, ప్రజలకు త్వరగా అందే విధంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బి రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామగుండం ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు పునరుద్ధరణకు పనులు వేగవంతం.. ఎంపీ వంశీకృష్ణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 1 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కోసం సాగుతున్న చర్యలు మరింత వేగం పొందుతున్నాయని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు గత రెండేళ్లుగా కేంద్ర సివిల్ ఏవియేషన్ శాఖతో జరుపుతున్న నిరంతర ప్రయత్నాలు ఫలితాల దిశగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.

ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ

మొదట ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన ప్రదేశంలో భౌగోళిక అడ్డంకులు ఉండటంతో ఆ సైట్‌ను రద్దు చేసినప్పటికీ, తమ పట్టుదలతో మరో ప్రత్యామ్నాయ స్థలంపై ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ నిర్వహించాలని కేంద్రాన్ని ఒప్పించామన్నారు. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం నేతృత్వంలో ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ ఖర్చుల కోసం రూ.50 లక్షలు కేంద్రానికి సమర్పించామని ఎంపీ తెలిపారు. ఈ అధ్యయనాన్ని త్వరితగతిన ప్రారంభించేందుకు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడుతో ఈరోజు మరోసారి భేటీ అయ్యి చర్చలు జరిపామని చెప్పారు. డిసెంబర్ 3 లేదా 4 తేదీల్లో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రత్యేక బృందం రామగుండం ప్రాంతాన్ని సందర్శించి కొత్త స్థలంపై సమగ్ర సర్వే చేపట్టనున్నట్లు మంత్రి హామీ ఇచ్చారని ఎంపీ వెల్లడించారు. సర్వే అనంతరం భూసేకరణ, తుది అనుమతుల ప్రక్రియలు ముందుకు సాగే అవకాశం ఉందని తెలిపారు. రామగుండం ఎయిర్‌పోర్ట్ స్థాపనతో రామగుండం, సింగరేణి ప్రాంతం, పెద్దపల్లి, మంచిర్యాల్, ఆదిలాబాద్ వంటి పరిసర జిల్లాల అభివృద్ధికి విపరీతమైన ఊపిరి వస్తుందని ఎంపీ అన్నారు. పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధి అవకాశాలకు ఇది పెద్ద ప్రోత్సాహం అవుతుందని తెలిపారు. "ప్రజల ఆశీర్వాదంతో రామగుండం ఎయిర్‌పోర్ట్ సాధించేవరకు నేను నిరంతరం కృషి చేస్తాను. ఇది ప్రాంత భవిష్యత్తు కోసం కీలకమైన ప్రాజెక్టుఅందరూ సహకరించాలి" అని ఎంపీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు

## ఒకే రోజు భార్య-భర్తలు మృతి



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 01: ఒకే రోజు భార్య-భర్తలు మృతి చెందిన సంఘటన మండలంలోని మండెలగూడెం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిసినవివరాల ప్రకారం గ్రామానికి చెందిన బత్తిని ఎల్లమ్మ(54) గత 13 సంవత్స రాల క్రితం ఆటో ప్రమాదంలో గాయపడి అనారోగ్యానికి గురై మంచంకే పరిమితమైంది. దీంతో భర్త బత్తిని సత్తయ్య (65) భార్య బాగోగులు చూసుకుంటు సేవలు చేసేవాడు. ఈ క్రమంలో సోమ వారం ఉదయం అనారోగ్యంతో ఎల్లమ్మ మృతి చెందడంతో మనస్థాపం చెందినభర్త సత్తయ్య సైతం నాలుగు గంటల వ్యవధి లోనే మృతి చెందాడు. గ్రామంలో ఒకే రోజు భార్య - భర్తలు మృతి చెందడంతో విషాదచాయలు అలుముకున్నాయి. ఈ సంద ర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ భార్య భర్తలు అన్యోన్యంగా ఉంటూ కష్టకాలంలో కూడా ఒకరికొకరు తోడుగా ఉంటు ఒకే రోజు మృతి చెందడం చాలాబాధకరమని వారన్నారు.

## పెండింగ్ భూ సేకరణ పనులు వారం రోజులలో పూర్తి చేయాలి

- .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- శ్రీపాద మార్గ్, జాతీయ రహదారి భూ సేకరణ పై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్-01 అక్షరం న్యూస్‌బీ

పెండింగ్ భూ సేకరణ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో శ్రీపాద ఎస్.డి.ఆర్, జాతీయ రహదారి భూ సేకరణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మంచిర్యాల వరంగల్ 4 లైన్ గ్రీన్ ఫీల్డ్ హైవే, మంథని లోని శ్రీపాద ఎస్.డి.ఆర్ నిర్మాణానికి పెండింగ్ భూ సేకరణ పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శ్రీపాద ఎస్.డి.ఆర్. నిర్మాణం సంబంధించి భూ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు. ఈ సమావేశంలో జాతీయ రహదారి అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ఎన్టీపీసీ టౌన్‌షిప్‌లో ఘనంగా జరిగిన మహా పడిపూజ మహోత్సవం... శోభయాత్ర





గోదావరిఖని, నవంబర్ 29 : ఎన్టీపీసీ పీటీఎస్ వైకుంఠపురంలోని హరి హర దేవాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం రాత్రి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పందళ రాజ వంశస్తులు రాజాది రాజ శ్రీ శ్రీ శ్రీ కార్తీక తిరునాల్ సురేష్ వర్మ మహారాజ్, అలాగే శబరి మళ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం 2024%-%25 మేళ్‌శాంతి శ్రీశ్రీశ్రీ బ్రహ్మశ్రీ అరుణ్‌కుమార్ నంబూద్రి హాజరై, తమ దివ్య ఆశీర్వాదాలతో మహోత్సవ పూజలు నిర్వహించారు. సాయంత్రం ఎన్టీపీసీ టౌన్‌షిప్ హనుమాన్ దేవాలయం నుండి శోభాయాత్ర కేరళ మంగళ వాయిద్యాల నడుమ అత్యంత వైభవంగా ప్రారంభమై భక్తులను మంత్రముగ్ధుల్ని చేసింది. రాత్రి 7 గంటలకు భజనలు, అనంతరం మహా పడిపూజా మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య జరిగింది. మేళ తాళాలు కోలాటాలతో మహిళలు పెద్ద ఎత్తున ఈ శోభ యాత్రకు స్వాగతం పలికారు. అష్టాభిషేకం, పుష్పాభిషేకం, శబరిమల సంప్రదాయం ప్రకారం పదునెట్టాంబడి కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూజ అనంతరం పందళ రాజు వంశస్థులు, మేళ్‌శాంతి ఇచ్చిన ఆశీర్వచనాలు భక్తులను ఆనందభరితులను చేశాయి. అదేవిధంగా స్వామి వారికి అభిషేకం చేసిన పవిత్ర నాణేలు భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- .. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ర్యాండమైజేషన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్-01 అక్షరం న్యూస్

పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జిల్లా పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల ర్యాండమైజెషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పోలింగ్ కేంద్రాల వారిగా సిబ్బంది కేటాయింపు నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ టి-యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి ప్రోక్యూర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందెలా చూడాలని అన్నారు. మండల కేంద్రాలకు అవసరమైన మేర బ్యాలెట్ బాక్సులు త్వరితగతిన పంపాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ,బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ లో చేరిక



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 01: మండలంలోని కంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి దేవస్థానం గట్టయ్య, బిజెపి నుండి అమృతం అంజయ్య జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాదె మహేందర్ రెడ్డి, కంచనపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు లోనే రవీందర్,కొలి పాక మల్లేష్,పురుషోత్తం,రఘు నాథపల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడుకడారి రవి తదితరులు పాల్గొన్నారు.



## గెలుపే ధ్యేయంగా కలిసికట్టుగా పని చేయాలి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు.



సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా) , డిసెంబర్ 01,అక్షరం న్యూస్.

డిసెంబర్ నెలలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ నాయకులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులందరూ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని, ప్రతీ ఒక్క కార్యకర్త సమన్వయంతో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామగ్రామాన వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపు కోసం కష్టపడాలని, ప్రతిపక్షాలు అవలంబించే తీరును,వారి ద్వంధ వైఖరిని ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియచేస్తూ చైతన్య పరచాలని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ,కలిసి కట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే విజయ రమణ రావు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మండల అధ్యక్షులు ,కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మార్కెట్ డైరక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## తాగి బండి నడిపి పట్టుబడిన వ్యక్తి కి మూడు రోజుల జైలు శిక్ష , మిగితా వారికి 14 వేల జరిమానా




జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్1 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన 8 మందిని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ గోదావరి ఖని వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరుచగా 7 గురికి 14000/- రూపాయల జరిమానా విధించారు. రెండో సారి పట్టుబడిన వ్యక్తిని 3 రోజులు జైలు శిక్ష విధించి కరీంనగర్ జిల్లా జైలుకు పంపారు.

